గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 05-12-2023

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-12-05 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2023-12-06 | 2023-12-07 | 2023-12-08 | 2023-12-09 | 2023-12-10 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 3.0 | 4.0 | 3.0 | 1.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.5 | 24.2 | 27.0 | 27.9 | 29.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.8 | 21.0 | 21.5 | 21.2 | 21.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 92 | 90 | 86 | 88 | 86 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 89 | 85 | 81 | 80 | 82 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 10 | 7 | 6 | 2 | 2 |
| గాలి దిశ (డిగ్రీ) | 230 | 230 | 160 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 6 | 7 | 6 | 5 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 23-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

అధిక వర్షాలు కురిసిన పొలాలలో శిలీంద్రపు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా వుండి తగు నివారణ చర్యలు చేపట్టాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

అధిక వర్షాలకు పొలాల్లో మరియు నారు మడులలో నిలిచిన నీటిని వెంటనే బయటకు వెళ్ళేలా చూడాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • నారు మడులలో నీరు నిలిచిన చోట్ల రైతులు మురుగు నీరు బయటకు పోవుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. • పొడి వాతావరణం ఏర్పడిన తరువాత పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 20 కిలోల యూరియ మరియు 10 కిలోల పోటాష్ ను వెధజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫ్యురాన్ 3 జి. గుళికలు ఎకరాకు 10 కిలోల చొ.న. వెదజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వేరుశనగ | • అధికంగా కురిసిన వర్షాల దృష్ట్యా నేలలో తేమ ఎక్కువ వున్నప్పుడు వేరుశనగ విత్తడం వలన మొలక కుళ్ళు ఏర్పడి నష్టపోయే అవకాశం వుంది. కనుక రబీ వేరుశనగ విత్తుటకు డిసెంబర్ మొదటి పక్షం వరకు సమయం ఉన్నందున రైతులు పంట విత్తుటకు సరైన పరిస్థితులు వున్నప్పుడు మాత్రమే విత్తుకొనవలెను. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | • అధిక వర్షాల వలన నీరు పారిన కూరగాయ పంట పొలాల్లో వర్షం తగ్గిన తరువాత యూరియా మరియు పొటాష్ వేసుకోవాలి. |
| మామిడి | • అధికంగా కురిసిన వర్షాలకు అనేక చోట్ల మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నిషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |